Y.S.Rajya Lakshmi II B.Sc., Classical Dance - ANU Youth Festival 2019






R.Blessy & Group ( group song ) - ANU Youth Festival 2019






M.Hari Priya & Group - ANU Youth Festival 2019






Rangoli and Mime team - ANU Youth Festival 2019





J.A.V.S.Kalyani, Western vocal solo – 1st prize






Y.S.Rajya Lakshmi, Classical vocal solo – 1st prize







ANU Youth festival 2019 – vijayothsavalu






ANU Youth festival 2019 – mehandi competition



installation






Spot painting

# యువజనోత్సవాల్లో విద్యార్థినుల ప్రతిభ

గుంటూరు ఎడ్యుకేషన్: ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో గత నెల 30 నుంచి ఈ నెల 2వ తేదీ వరకూ నిర్వహించిన అంతర్ కళాశాలల యువజనోత్సవాల్లో ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ పుల్లారెడ్డి తెలిపారు. సాంబశివ పేటలోని మహిళా కళాశాలలో మంగళవారం జరిగిన విద్యార్థినుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సంగీత, శాస్త్రీయ నృత్య పోటీల్లో బీఎస్సీ ద్వితీయ సంవత్సర విద్యార్థిని వైఎస్ రాజ్యలక్ష్మి, వెస్ట్రన్ వోకల్ సోలో బీఏ ప్రథమ సంవత్సర విద్యార్థిని జె.కళ్యాణి, మైమ్‌లో పి.శ్రీప్రియ బృందం ప్రథమ స్థానంలో నిలిచారని వివరించారు. అదేవిధంగా రంగోలిలో బీఎస్సీ ద్వితీయ సంవత్సర విద్యార్థిని ఈ.పావని ద్వితీయ, లలిత సంగీతంలో వైఎస్ రాజ్యలక్ష్మి తృతీయ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ కె.విజయబాబు, కల్చరల్ కో-ఆర్డినేటర్ కొమ్మనబోయిన సుజాత, అధ్యాపకులు ఆర్.భాస్కరరావు, సీహెచ్ తులసి, కల్చరల్ కమిటీ సభ్యులు బి.వెంకటేశ్వరరావు, రామరాజు, ఎస్ఎల్‌బీ శంకరశర్మ, ముజబుర్ రెహ్మాన్, సీహెచ్ అనిత, జి. గౌరీ, హిమబిందు విద్యార్థినులను అభినందించారు.



విద్యార్థినులతో ప్రిన్సిపాల్ పుల్లారెడ్డి, అధ్యాపకులు



హిందూ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు

**హిందూ కళాశాల విద్యార్థుల ప్రతిభ**

గుంటూరు ఎడ్యుకేషన్: ఏఎన్‌యూలో ఈ నెల 2న ముగిసిన యువజనోత్సవాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన హిందూ కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎస్వీఎస్ సోమయాజి తెలిపారు. మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సోమయాజి మాట్లాడుతూ క్విజ్, వెస్ట్రన్ గ్రూప్, లలిత సంగీతంలో ప్రథమ బహుమతి, వెస్ట్రన్ సోలో, ఫోక్ ఆర్కెస్ట్రా, మిమిక్రీల్లో ద్వితీయ, స్కిట్, జానపద నృత్యం, వక్తృత్వం, ఇన్‌స్టలేషన్, ఇండియన్ గ్రూప్ సాంగ్ అంశాల్లో తృతీయ బహుమతి సాధించారని పేర్కొన్నారు. మొత్తం 11 అంశాల్లో బహుమతులు సాధించి, ద్వితీయ స్థానంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, ప్రిన్సిపాల్ వి.మణికుమారి, వైస్ ప్రిన్సిపాల్స్ డీఎస్ దీక్షిత్, ఎన్.విశ్వం, లలిత కళా సమితి అధ్యక్షుడు కేవీఎస్ దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.బాలశౌరి, అధ్యాపకులు డాక్టర్ వేణుగోపాలరావు, సరిత, సోని, శరత్, రాంబాబు, తిరుమల అభినందించారు.

# ముగిసిన యువజనోత్సవాలు

గుంటూరు(విద్య), డిసెంబరు 10: రెండురోజుల నుంచి జిల్లా స్థాయిలో జూమ్‌యాప్ ద్వారా నిర్వహిస్తున్న యువజనోత్సవాలు గురువారంతో ముగిశాయి. చివరిరోజు వక్తృత్వం, ఏకాంకిక, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీలకు పద్మశ్రీ, డాక్టర్ విజయబాబు, చైతన్యదీక్షిత్ తదితరులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

**పోటీల్లో విజేతలు వీరే..**

కూచిపూడిలో వైఎస్ రాజ్యలక్ష్మి, సీహెచ్ ప్రీతికృష్ణ, భరతనాట్యంలో పెదపూడి నాగసాయి ప్రవల్లిక, క్లాసిక్ వోకల్(కర్ణాటక)లో వైఎస్ రాజ్యలక్ష్మి, ఎస్ సుషీ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీణలో వైష్ణవి, ఎంవీఎస్ఎల్ సౌమ్య, ఫ్లూట్‌లో నవీన్, బహుమతి సాధించారు. వక్తృత్వంలో సాయివెంకటకృష్ణ, నాయుడు సూరజ్‌వర్ధన్, ఫోక్‌డ్యాన్స్‌లో ఏబీఆర్‌జీడీసీ గ్రూపు రేపల్లె, జే చంద్రాగ్రూపు తెనాలి, ఫోక్ సాంగ్‌లో ఆర్ పద్మప్రియాగ్రూపు, హారికగ్రూపు, వన్ యాక్ట్‌ప్లేలో నవరత్నం గ్రూపు, విజ్ఞాన్ గ్రూపు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించాయి. మ్యాజిక్‌లో పండిట్ గోపీకృష్ణ, మోడ్రన్‌సాంగ్‌లో ఎన్ సోఫియాగ్లోరీ, ఫరానా, మోడ్రన్‌డ్యాన్స్ తోకల జెస్సీకుమార్, చిగుళ్ళ సుమలత విజేతలుగా నిలిచారు. వక్తృత్వం(తెలుగు)లో షేక్ సూరజ్‌అహ్మద్, పొన్నమండల ప్రదీప్‌రాజు, మోనోయాక్షన్‌లో తడువాయి కళ్యాణి, మదిర శామ్యూల్‌రాజు, వయోలిన్‌లో ఆర్ ఫణిసాయిశృతి, ఎంట్రి

Divisional level youth festival conducted by step 2019 – classical vocal solo




Western dance – Devi bai II B.Sc.



College day cultural competitions 2020





Prize winners of essay writing competition conducted by Indian Bank Guntur







Elocution competition conducted by District Library Guntur



Yuva Mahotsav 2020 conducted by dept of Youth Services STEP and DSA, Guntur

